రైతే దేశానికి జరుమ
వ్యవసాయమే ప్రగతికి వారిధి

రైతు బలం... దేశం బలం

తెలయ రాష్ట్రాల
రైతన్నల కోసం...
రైతన్నల గోసతుక

- సంచిక : 01
- సంపుటి : 01
- తేది : 15-08-2026 శనివారం
- పేజీలు : 08

# ఆదిత్రేత

వ్యవసాయ పత్రిక
( టీ మీడియా అనుబంధం )



వ్యవసాయ టెక్నాలజీ | మట్టిల విభాగం | వాతావరణ సమాచారం | ప్రభుత్వ పథకాలు | పశుసంపదకులు | మార్కెట్ ధరలు

Published From : Hyderabad, Telangana
www.tmedia.in | info@tmedia.in

రైతు సంక్షేమం | వ్యవసాయం అభివృద్ధి | గ్రామీణ ప్రగతి | ఆహార భద్రత | సమక్షం భారత్

Follow Us :

T MEDIA

శుక్రవారం | 15 ఆగస్టు 2026 | తెలంగాణ | పేజీ : 1 | వెల : ₹ 5.00

# వ్యవసాయ ఉత్పాదకత పెంపునకు కృషి

• పంటల్లో అధిక దిగుబడులే లక్ష్యంగా పరిశోధనలు: కలెక్టర్ దివాకర టీసి



వ్యవసాయ పరిశోధన కేంద్రం అధికారులు కలెక్టర్‌కు కేంద్రం ఏర్పాటు, ప్రధాన లక్ష్యాలు, ఇప్పటిపరకు చేపట్టిన పరిశోధన కార్యకలాపాలు, వివిధ పంటలలో అభివృద్ధి చేసిన సాంకేతికతలు, విత్తనోత్పత్తి తధితర అంశాలను వివరించారు. మధిర వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రారంభం తర్వాత జొన్న, పప్పుధాన్యాలు, ప్రస్తుదం పెసర, మినుము పంటలపై ప్రధానంగా పరిశోధనలు, విత్తనోత్పత్తి కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు శాస్త్రవేత్తలు కలెక్టర్‌కు వివరించారు.

మధిర: మధిర వ్యవసాయ పరిశోధన కేంద్రం సేవలు రైతులకు మరింత చేరువ చేసి నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టి పంటల్లో అధిక దిగుబడులే లక్ష్యంగా పరిశోధనలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టీసి అన్నారు. మధిర పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన వ్యవసాయ పరిశోధన కేంద్రం వ్యవసాయ పాలిటెక్నిక్ ను జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. పరిశోధన కేంద్రంలో కొనసాగుతున్న పరిశోధనలు, ఎలన్నినో ప్రభావానికి అనుకూలమైన విత్తనాల సరఫరా, విత్తనోత్పత్తి, పంటల సాగు, మౌలిక వసతులు, సిబ్బంది వివరాలు, వ్యవసాయ పాలిటెక్నిక్‌లో అందిస్తున్న కోర్సులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు.

▶ పూర్తి వివరాలు 2లో...

## ప్రరములు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



గణపురం: రామప్ప నుండి దేవాధుల నీటిలో గణప్ప సముద్రం సరస్సును వెంటనే నింపి ఆయకట్టు రైతులకు సాగునీరు ఇవ్వాలని నీటి పారుదల శాఖాధికారులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశించారు. శుక్రవారం గణపురం మండలపరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్పంచులు, వివిధ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

▶ పూర్తి వివరాలు 2లో...

## సబ్‌స్టేషన్ వద్ద రైతుల ధర్నా



పాలకుర్తి మండలం, మంచుప్పల గ్రామంలో గత వారం రోజులుగా వరి నాట్లు సాగు చేసుకుంటున్న రైతులకు కరెంటు అంతరాయం తీవ్రంగా ఉన్నందున రోడ్డుపై బైఠాయించిన రైతులు ధర్నా చేశారు. పంటలు వేసుకుంటారు కానీ పంటలకు నీళ్లు ఇవ్వరు, మోటార్లు నడపడానికి కరెంటు ఇవ్వరు,చెరువుల్లో నీళ్ల లేవు, బోర్లలో నీళ్లు ఉన్నా విద్యుత్ లేక రైతు ఏం చేయాలి?

▶ పూర్తి వివరాలు 2లో...

## రీ సర్వేతో ప్రభుత్వ భూముల పరిరక్షణ



మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా రీసర్వేలో భాగంగా ప్రభుత్వ, ఆబాధి , పట్టాదార్ భూముల సర్వే ప్రక్రియ వేగవంతంగా సాగుతోందని జిల్లా కలెక్టర్ స్రాస్తనీల్లి శబరిన్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని దంతాలపల్లి మండలం, కాల్వపల్లి గ్రామాల్లో జరుగుతున్న క్షేత్రస్థాయి సర్వే పనులను స్వయంగా తనిఖీ చేసి, పాలు, సూచనలు జారీ చేశారు.

▶ పూర్తి వివరాలు 2లో...

80 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మన స్వాతంత్ర్య సమరయోధులకు నివాళి..
మన దేశ అభివృద్ధికి మన కర్తవ్యాల్ని అంకితం

జై హింద్! జై భారత్!!